రామయ్యకు సర్వాంగ స్వర్ణ కవచాలంకరణ

రామయ్యకు కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

భద్రాచలం, జూన్ 7: భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ. 5కోట్లతో తయారు చేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచాలను ధరింపజేశారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం తదితర పూజలు జరిపారు. అనంతరం బేడా మండపంలో స్వామివారికి సంప్రదాయబద్ధంగా కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

నీట్ ర్యాంకర్లకు సన్మానం

విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అన్నపురెడ్డిపల్లి, జూన్ 7: ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాల్లో ర్యాంకులు సాధించిన అన్నపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బోడా పద్మ-శ్రీకృష్ణ దంపతుల కుమార్తె హిమ వర్షిని, కుమారుడు లక్ష్మణ్ సాహిత్ శుక్రవారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ... విద్యార్థులు గొప్ప చదువులు చదువుకోవాలని, భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

13 వరకు దోస్త్ రెండో డ్రైవ్

లక్ష్మీదేవిపల్లి, జూన్ 7 : కొత్తగూడెం ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో చేరడానికి దోస్త్ రెండో డ్రైవ్ అడ్మిషన్లకు ఈ నెల 13వ తేదీ వరకు అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ హవీలా తెలిపారు. రెండో డ్రైవ్‌లో అడ్మిషన్లు పొందడానికి ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం పాస్ అయిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, మరింత సమాచారం కోసం 9948175600 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

రేపు జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్ష

కొత్తగూడెం టౌన్, జూన్ 7: ఈ నెల 23వ తేదీన తెలంగాణ హైకోర్టు నిర్వహించనున్న జూనియర్ సివిల్ జడ్జి స్క్రీనింగ్ టెస్టును యువ న్యాయవాదులు విజయవంతంగా ఎదుర్కోవడంలో సహాయ పడేందుకు నమూనా మోడల్ పరీక్షను ఈ నెల 9వ తేదీన కొత్తగూడెంలో నిర్వహించనున్నట్లు ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎంవీ ప్రసాదరావు, రమేశ్‌కుమార్ మక్కడ్ తెలిపారు. ఐలూ ఆధ్వర్యంలో జరిగే ఈ పరీక్ష కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాల్‌లో ఉదయం10: 30 గంటలకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో మోడల్ టెస్టు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

కంట్రోల్ రూమ్‌ను పునరుద్ధరించాలి

మణుగూరు టౌన్, జూన్ 7: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో జరుగుతున్న వరుస దొంగతనాలను అరికట్టేందుకు కంట్రోల్ రూమ్‌ను పునరుద్ధరించాలని టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెల్లి వెంకట్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన డీఎస్పీ రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. కాలనీలో చొరబడి దొంగతనాలకు పాల్పడుతున్నారని, ఇలాంటి ఘటనల వల్ల కార్మిక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా వీధిన పడ్డ సందర్భాలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని స్థానిక ఏరియా ఆస్పత్రి ఎదురుగా ఉన్న పోలీస్ కంట్రోల్ రూమ్‌ను పునరుద్ధరించి సిబ్బందిని కేటాయించి గస్తీ మరింత పెంచాలని కోరారు. స్పందించిన డీఎస్పీ రాత్రి వేళల్లో మరింత గస్తీ పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో రామాచారి, బంగారి పవన్‌కుమార్, మునిగేల నాగేశ్వరరావు, వినయ్‌కుమార్, శ్రీనివాస్, రమేశ్, ఇమ్రాన్ ఉన్నారు.

తక్షణమే రుణమాఫీని పూర్తి చేయాలి

వినతి పత్రం అందజేస్తున్న ప్రజాపంథా నాయకులు

అశ్వారావుపేట, జూన్ 7: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీని తక్షణమే పూర్తి చేయాలని అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం డిమాండ్ చేసింది. స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట శుక్రవారం జరిగిన ధర్నానుద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోకినపల్లి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు కంగాల కల్లయ్య మాట్లాడారు. సబ్సిడీపై యంత్ర పరికరాలను అందించాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్-మాస్‌లైన్ (ప్రజాపంథా), సంఘం బాధ్యులు వాసం బుచ్చిరాజు, ధర్మల సీతారాములు, కంగాల భూలక్ష్మి, కారం మల్లేష్, గొంది లక్ష్మణరావు, గోవిందరావు, కొర్రి రాజులు, రాంబాబు, జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకొయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **పాల్వంచ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **తాటికొండ సీతమ్మ** W/o : ప్రసాద్, **వయస్సు** : 40 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 23-6-57/1, పేటచెరువు, పాల్వంచ, పాల్వంచ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా కొయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రార్, ఖమ్మం సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, పాల్వంచ మునిసిపాలిటి పరిధిలో చేరిన పేట చెరువు యందు గల ఇ.నెం. 23-6-80 (PTIN No. 1108007997) దాఖలా RCC బిల్డింగ్ అందుకు అనుభందమైన ఖాళీ నివేశన స్థలంతో సహా గల దాని మొత్తం వైశాల్యం. 308.13 చ॥గ॥ / 257.63 చ॥మీ॥, RCC బిల్డింగ్ కట్టుబడి వైశాల్యం. 350.00 చ॥అ॥, **డాక్యుమెంట్ నెం. 1164/2024** గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు:** ఇతరుల స్థలం, **పడమర** : ప్రభుత్వ కమ్యూనిటి హాల్, **ఉత్తరం** : మున్సిపల్ రోడ్డు, **దక్షిణం** : మున్సిపల్ రోడ్డు.

పలివెల గణేష్ బాబు, అడ్వకేట్, కొత్తగూడెం.
సెల్ : 9849246278

1వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు

భద్రాచలం, జూన్ 7: పినపాక లోని తెలంగాణ గిరిజన సంక్షేమ మినీ గురుకుల బాలికల విద్యాలయంలో ఒకటి తరగతిలో ప్రవేశాలకు, రెండు నుంచి 5వ తరగతిలో బ్యాక్ లాగ్ సీట్ల ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన గిరిజన విద్యార్థినులు తమ దరఖాస్తులను పినపాక మినీ గురుకుల హెచ్ ఎంకు సమర్పించాలని, ఈ నెల 11నుంచి 18 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక ఉంటుందని పీవో తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

మణుగూరు టౌన్: తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న హెచ్ఎం, కరకగూడెం: గొల్లగూడెంలో బడిబాట ర్యాలీ, బూర్గంపహాడ్: బడిబాట ర్యాలీ

మణుగూరు టౌన్, జూన్ 7: ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, నాణ్యమైన విద్యపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని యూపీఎస్ కూనవరం హెచ్ఎం షేక్ మీరా హుస్సేన్ అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో రెండో రోజు కూనవరంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ బడి ఈడు పిల్లల వివరాలు సేకరించారు. తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలన్నారు. కార్యక్రమంలో ఏనిక ప్రమీల, టీచర్లు సారయ్య, ఆదినారాయణ, రత్నకుమార్, కృష్ణకుమారి, ఛాయాదేవి, క్లస్టర్ ఆఫీసర్ లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ వీరా కుమారి, శశిరేఖ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిలోనే మెరుగైన విద్య..

చండ్రుగొండ, జూన్ 7: ప్రభుత్వ బడిలోనే మెరుగైన విద్య లభిస్తుందని జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కే భవాని అన్నారు. శుక్రవారం మద్దుకూరు గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్‌లో బడిబాట..

కొత్తగూడెం టౌన్: కూలీలైన్‌లో అంగన్‌వాడీ బడిబాటలో పాల్గొన్న టీచర్లు, పిల్లలు

బూర్గంపాడు, జూన్ 7: బడిబాట కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని బూర్గంపహాడ్ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఉపాధ్యాయులు ప్రదర్శన చేపట్టారు. మండలంలోని ఇరవెండి శ్రీరాంపూర్, చింతకుంట గ్రామంలో బడిబాట నిర్వహించారు. కార్యక్రమంలో టీచర్లు రూప్లా, బాబురావు, రమేశ్ పాల్గొన్నారు.

గొల్లగూడెంలో బడిబాట..

కరకగూడెం, జూన్ 7: మండలంలోని సమత్‌మోతే పంచాయతీ గొల్లగూడెం గ్రామంలో బడిబాట నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పాఠశాలలో, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులను, చిన్నారులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో పాఠశాల, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో..

కొత్తగూడెం టౌన్, జూన్ 7 : పెద్దపిల్లలకే కాదు చిన్న పిల్లలకు బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ బడిబాట నిర్వహిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేరే పిల్లల కోసం ఈ సెంటర్ల పరిధిలో తల్లులతో ర్యాలీలు చేస్తున్నారు. జిల్లా సంక్షేమ అధికారి విజేత ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కొత్తగూడెం సెక్టార్ పరిధిలో కూలీ లైన్‌లో పిల్లతో ర్యాలీ చేశారు. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని టీచర్లు పద్మ, ప్రసన్న తల్లులకు అవగాహన కల్పించారు.

లైసెన్స్ షాపుల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలి

కరకగూడెం: రికార్డులు పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారిణి అఫ్జల్‌బేగం, అన్నపురెడ్డిపల్లిలో ఏడీఏ తాతారావు

అన్నపురెడ్డిపల్లి, జూన్ 7: రైతులు లైసెన్స్ కలిగిన దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలని మణుగూరు ఏడీఏ తాతారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, గోడౌన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా తాతారావు మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని, ఎరువులను డీబీటీ ద్వారానే విక్రయించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏవో అనూష, ఏఈవో ప్రశాంత్ పాల్గొన్నారు.

ఎరువుల షాపుల్లో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

పినపాక, జూన్ 7: మండలంలోని ఎరువుల దుకాణాలను శుక్రవారం అశ్వారావుపేట టాస్క్‌ఫోర్స్ వ్యవసాయ శాఖ ఏడీఏ అఫ్జల్ బేగం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె దుకాణాదారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. దుకాణాదారులు నకిలీ విత్తనాలు అమ్మినట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకుని లైసెన్స్‌లు రద్దు చేస్తామని అన్నారు. మణుగూరు డివిజన్ ఏవో రామశివరావు, కరకగూడెం ఏవో ఛటర్జీ, ఏఈవోలు లక్ష్మణ్‌రావు, రమేష్, ప్రశాంత్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

మణుగూరు టౌన్, జూన్ 7: విత్తన దుకాణాల్లో నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినంగా వ్యవహరిస్తామని టాస్క్‌ఫోర్స్ అధికారిణి అబ్దుల్ బేగం అన్నారు. శుక్రవారం మణుగూరు సబ్ డివిజన్‌లో ఎరువుల దుఖానాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఏవో రామశివరావు, సిబ్బంది ఆమెతో పాటు ఉన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయించొద్దు

కరకగూడెం, జూన్ 7: నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని టాస్క్‌ఫోర్స్ అధికారి అఫ్జల్ బేగం హెచ్చరించారు. శుక్రవారం ఆమె కరకగూడెం మండలంలో విత్తన, ఎరువుల, పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి ఛటర్జీ, విస్తరణ అధికారులు, అనిల్, ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

చండ్రుగొండలో తనిఖీలు

చండ్రుగొండ, జూన్ 7: నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ ఏడీఏ తాతారావు హెచ్చరించారు. చండ్రుగొండలోని విత్తన విక్రయ దుకణాలను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, డీలర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఏవో వినయ్, ఏఈవోలు, డీలర్లు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేకం

పంచామృతాభిషేకం చేస్తున్న అర్చకులు

పాల్వంచ రూరల్, జూన్ 7 : మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో శ్రీకనకదుర్గ అమ్మవారికి శుక్రవారం అర్చకులు పంచామృతాభిషేకం చేశారు. అమ్మవారి జన్మస్థలం వద్ద ప్రత్యేక పూజలు చేసి పసుపు, కుంకుమ, గాజులు, ఒడిబియ్యం సమర్పించారు. పాల్వంచ పట్టణానికి చెందిన పోటు ప్రకాశరావు-వాణి దంపతులు ఆలయ పునఃనిర్మాణ పను ల కోసం రూ.10,116 లను విరాళంగా అందించారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

మాట్లాడుతున్న నిమ్మల రాంబాబు

పాల్వంచ, జూన్ 7 : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఇఫ్టూ జిల్లా నాయకుడు నిమ్మల రాంబాబు అన్నారు. పాల్వంచ పట్టణంలోని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వందరోజుల్లో పథకాలన్నీ అమలు చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి ఆరునెలలు కావస్తున్నా ఎందుకు అమలుచేయడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో రాయబారపు వెంకటేశ్వర్లు, పగిడిపల్లి సంజీవరావు, కుంజా రమేశ్ పాల్గొన్నారు.

'చదువు ప్రాధాన్యతను వివరించాలి'

మాట్లాడుతున్న ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి

పాల్వంచ రూరల్, జూన్ 7 : ప్రభుత్వ పాఠశాలల్లో నేర్పే చదువు, సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు తెలియజేసి విద్యార్థులను అధికసంఖ్యలో ప్రభుత్వ బడుల్లో చేర్పించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో శుక్రవారం బడిబాట కార్యక్రమంపై ఉపాధ్యాయులు, ఇతరశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో మహిళాసంఘాలతో కమిటీలు వేసి, ఆ గ్రామంలో చదువుకునే విద్యార్థుల లిస్ట్ తయారు చేసి ఆయా తల్లిదండ్రుల వద్దకు వెళ్లి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలను నూరుశాతం ప్రభుత్వబడుల్లో చేర్పించాలని ఎంఈవో శ్రీరామ్మూర్తి ఉపాధ్యాయులను కోరారు. సమావేశంలో తహసీల్దార్ వివేక్, సీడీపీవో రేవతి, ఎంపీవో నారాయణ, నోడల్ అధికారి ప్రకాశరావు, ఏపీఎం రాంబాబు, ఏపీవో రంగా, సూపర్‌వైజర్లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తుల కుట్టు పనుల పరిశీలన

యూనిఫాంను పరిశీలిస్తున్న అధికారులు

చుంచుపల్లి, జూన్ 7: ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఏకరూప దుస్తుల(యూనిఫాం) కుట్టు పనులను చుంచుపల్లి మండల ప్రత్యేక అధికారి సులోచనరాణి శుక్రవారం పరిశీలించారు. బాబూక్యాంప్‌లో కుడుతున్న ఏకరూప దుస్తులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ నెల 12వ తేదీ నాటికి దుస్తులను అందజేయాలన్నారు. అన్ని పాఠశాలల్లో పారిశుద్ధ్యం, పిచ్చిమొక్కల తొలగింపు, మరుగుదొడ్లు, మూత్రశాలలను శుభ్రపర్చాలని సిబ్బందికి సూచించారు. ఎంపీవో గుంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

మురుగు నిల్వ లేకుండా చూడాలి

మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్ కనకం తనూజ

చండ్రుగొండ, జూన్ 7: ఇంటి పరిసరాల్లో మురుగు నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ కనకం తనూజ అన్నారు. శుక్రవారం మండలంలోని అయ్యన్నపాలెం గ్రామంలో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమంలో ఆమె నీటి నిల్వలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలు దరిచేరవన్నా రు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

తోటి విద్యార్థులకు స్ఫూర్తి నింపడం అభినందనీయం: ఐటీడీఏ పీవో

విద్యార్థినికి మెమొంటో అందజేస్తున్న పీవో ప్రతీక్ జైన్

భద్రాచలం, జూన్ 7: కొత్తగూడెంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో చదివిన విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో ఐఐఎం, ఐఐటీలో సీట్లు సాధించి తోటి విద్యార్థులకు స్ఫూర్తి నింపడం అభినందనీయమని ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం పీవో చాంబర్లో కరకగూడెం మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన పాయం ప్రవళ్లిక సీఏటి-ఎంబీఏ కోర్సులో 66.44శాతం మార్కులు సాధించి కోల్‌కటాలో సీటు సాధించిందని, బూర్గంపాడు మండలం అంజనాపురం గ్రామానికి చెందిన బానోత్ స్వాతి ఐఐటి జేఏఎం-పీజీ గణితంలో 1449 ర్యాంకు సాధించి చెన్నైలో సీటు సంపాదించిందని, పినపాక మండలం అమరవరం గ్రామానికి చెందిన వజ్ర మానస ఐఐటీ జేఏఎం-పీజీ ఫిజిక్స్‌లో 5042 ర్యాంకు సాధించి జోధ్‌పూర్‌లో సీటు కైవసం చేసుకుందని పీవో తెలిపారు. అత్యుత్తమ మార్కులతో ర్యాంకులు సాధించి మంచిపేరు తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రిన్సిపాల్, వారి తల్లిదండ్రుల సమక్షంలో ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గురుకుల ఆర్సీవో వెంకటేశ్వరరాజు, కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, అధ్యాపకులు అనురాధ, సునీత, కృష్ణ, స్పందన పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎంఈవో

జూలూరుపాడు, జూన్ 7 : మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖాధికారి గుగులోత్ వెంకట్ శుక్రవారం పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వీవోలు, సెర్ప్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభం కాగానే విద్యార్థులకు పంపిణీ చేసేందుకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ నెల 10న అన్ని పాఠశాలలకు ఏకరూప దుస్తులను అందజేస్తామన్నారు. పాఠశాలలు ప్రారంభం నాటికి పాఠశాలల్లో అసంపూర్తిగా ఉన్న మరమ్మతు పనులను పూర్తి చేయాలన్నారు. సమావేశంలో మండల విద్యాశాఖ నోడల్ ఆఫీసర్ సంజీవరావు, ఏపీవో సత్యనారాయణరాజు, సీసీలు బండ్ల మధుసూదన్‌రావు, నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, వీవో సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయండి

మద్దుకూరు ఆదర్శ పాఠశాలను పరిశీలిస్తున్న పంచాయతీరాజ్‌శాఖ ఈఈ ఎస్ శ్రీనివాసరావు

చండ్రుగొండ, జూన్ 7: ఆదర్శ పాఠశాలల్లో పనులు త్వరగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ ఈఈ ఎస్ శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మద్దుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదర్శ పాఠశాల పనులను ఆయన అకస్మికంగా పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. చండ్రుగొండ మండలంలో 21 పాఠశాలలకు ఆదర్శ పాఠశాల పథకం క్రింద నిధులు మంజూరయ్యాయని, పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసరావు, హెచ్ఎం భవాని పాల్గొన్నారు.

నేలకొరుగుతున్న సోలార్ వీధిదీపాలు

పడిపోయిన సోలార్ వీధి దీపాలు

రామవరం, జూన్ 7 : 'రాజుల సొమ్ము రాజులపాలు... సింగరేణి సొమ్ము కమీషన్ల పాలు...' అన్న చందంగా ఉందని అంటున్నారు స్థానికులు. సింగరేణి ఏరియా, ప్రభావిత ప్రాంతాల్లో సింగరేణి సోలార్ విద్యుత్ దీపాలను సుమారు కోటి రూపాయల వ్యయంతో ఏర్పాటు చేశారు. అవి మూన్నాళ్ల ముచ్చటగానే వెలిగాయి. చాలాచోట్ల విద్యుద్దీపాలు వర్షానికి నేలకొరిగాయి. విద్యుత్ దీపాలకు ఉన్న సోలార్ ప్యానల్, బ్యాటరీలు చోరీకి గురవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు పట్టించుకొని సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

చెత్తబండ్లను అడ్డుకున్న కాలనీవాసులు

ఆటోలను నిలిపి ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

పాల్వంచ, జూన్ 7 : పాత పాల్వంచ గ్రామం మధ్యలో నుంచి మొర్రేడు వాగు డంపింగ్ యార్డుకు పోతున్న చెత్త ఆటోలను(స్వచ్ఛ) గ్రామస్తులు శుక్రవారం అడ్డుకున్నారు. గ్రామం మధ్యలో నుంచి వెళ్ల డం వల్ల దుర్వాసన వస్తుందని గ్రామస్తులంతా అడ్డుకొని రెండుగంటలపాటు ఆటోలను నిలిపివేశారు. విషయం తెలుసుకున్న కమిషనర్ స్వామి, శానిటేషన్ అధికారి లక్ష్మణ్‌రావు ఘటనా స్థలానికి చేరుకున్నారు. డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు గ్రామస్తులతో మాట్లాడారు. మరో రెండునెలల్లో వేరే మార్గం ద్వారా డంపింగ్‌యార్డుకు తీసుకెళ్తామని అధికారులు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

గుట్కా ప్యాకెట్లను స్టేషన్‌కు తరలిస్తున్న ఎస్సై విజయలక్ష్మి

భద్రాచలం, జూన్ 7: పట్టణంలో రాజస్థాన్ వ్యాప